
# ఓ తల్లి కథ

గరికిపాటి ఏడుకొండలు




ఒకవైపు నింగినంటిన తారాజువ్వలు టపటప ధ్వనులు చేస్తూ నక్షత్రాలను వర్షిస్తున్నట్లు కళ్ళు జిగేల్‌మనిపించే తళుకులు వదులుతున్నాయి. మరోకవైపు సన్నాయి మేళం ఊపందుకుంది. ఆ రెంటి నడుమా మరొక అద్భుతం. ఆకాశం నుండి దేవతలు పూలవర్షం కురిపిస్తున్నట్లు మల్లె మొగ్గలు, గులాబీ రేకులు పడుతున్నాయి.

ఆ నయనానందకరమైన దృశ్యం పెళ్ళి ఊరేగింపు కాకపోయినా చావు కూడా పెళ్ళికి ఏమీ తీసిపోని విధంగా ఆడంబరంగా చేసే స్థాయికి మనిషి ఎదిగాడు అనే విషయాన్ని స్పష్టం చేస్తూ నీలమ్మ అంతిమయాత్ర ప్రారంభమైయింది.

"ఇవ్వాళ పోతే రేపటికి రెండు. చావనేది ఎవరికైనా ఉంది. ఇలాంటి బంగారంలాంటి చావు అందరికీ రాదు. ఏనాడో పెట్టి పుట్టుంటేనే దక్కేది. నీలమ్మ నిజంగా అదృష్టవంతురాలు. ఎన్నో కష్టనష్టాలకు, ఒడిదుడుకులకు, ఎదురు నిలిచి పిల్లల్ని గొప్పగా చదివించి పెద్ద చేసినందుకు ఏ తల్లికీ దక్కని అదృష్టం ఈనాడు ఆమెకు దక్కింది.

ఇంతటి చావు నూటికో కోటికో ఏ ఒక్కరికో గాని దక్కదు. భగవంతుడు నీలమ్మకి దక్కించి కష్టపడినోళ్ళకి సుఖం ఏదో రోజు దక్కుతుందనే గొప్ప నిజాన్ని తెలియజేశాడు. అందుకనే ఆ మహాతల్లి పూలరథం మీద అంగరంగ వైభవంగా వెళ్ళి పోతోంది. బంగారుతల్లీ!" అంటూ శ్లాఘిం

చారు చిన్నా పెద్దా, ఆడా మగా ప్రతి ఒక్కరూ.

మరణం మనిషిని మంచివారిని చేస్తుంది అనే విషయం మరొక్కసారి ఋజువైనా ప్రతి ఒక్కరి పలుకుల్లోనూ నిజాలున్నాయి. ఆ నిజాల్లోనే మరొక్క నిజం మరుగున పడిపోయింది. అదే – ఐదుగురు కొడుకులున్న నీలమ్మ శవం గ్రామానికి ఏ ఒక్క కొడుకు ఇంటినుండీ కాక "ఓల్డ్ ఏజ్ హోం" నుండి రావటంపై పెదవి విప్పే అవకాశాన్ని కలగనివ్వలేదు.

ఐదుగురు కొడుకుల తల్లి అంతిమ యాత్రలో మొదటి నలుగురు కొడుకులు పాడె పట్టగా ఆఖరివాడు తలకొరివి పెట్టేందుకు ముందు నడవసాగాడు. ఊరంతా అహో! ఓహో! అనుకునేలా శ్మశానానికి చేరిన అంతిమ యాత్రలోని శవం ఆచార వ్యవహారాల ప్రకారం తంతు ముగిసిన తర్వాత కట్టెలలో భగభగా కాలిపోతోంది. చితిమంటలు నింగినంటినట్లు ఎగసిపడుతున్నాయి. నిజంగానే ఆకాశంలో స్వర్గం ఉంది అనిపించేలా ఒక క్షణం తమ తల్లి వెళ్ళిపోతున్న భ్రమ కలిగించింది, ప్రతివాడిలో ఏదో ఒక మూల. అయినా తమ తల్లికి ఎంతవరకు న్యాయం చేశామనే ఆత్మ పరిశీలనకు మాత్రం అవకాశం ఇవ్వలేదు. ఏ ఒక్కరూ తమ తల్లిని మహారాణిలా చూశాం, భోగభాగ్యాలు అనుభవించేలా ఉంచాం అనే అహంకారపూరిత ధోరణే.

ఐదుగురు కొడుకుల తల్లయిన నీలమ్మ జీవితం ఏనాడూ వడ్డించిన విస్తరి కాలేదు. అడుగడుగునా కష్టాల పరంపరగానే కొనసాగింది. తండ్రిగా పేరుకి మాత్రమే అయిన ధనుంజయం తన కష్టాన్ని కల్లుపాకలకీ, సారాకొట్టుకీ సరిపెట్టుకునేవాడయ్యాడు. బాధ్యత విస్మరించిన భర్త అవటంతో జన్మనిచ్చిన పిల్లలకు మంచి జీవితాన్ని ప్రసాదించాలనే కృతనిశ్చయంతోనే ప్రతిఘటనలు, హితబోధలు, లోకనిందలు ఎదుర్కొనవలసిన సమయంలోనూ, సున్నితంగా ప్రతిదానిని ఛేదించుకుంటూ ముందుకు సాగేందుకు నడుం బిగించింది.

"పిల్లల్ని చదివించి ఏం ఉద్ధరించాలంటా! ఎక్కడోక్కడ కూలికో నాలికో పెడితే నాలుగు రాళ్ళు తెస్తారు. వారి బతుకు వారు బతుకుతారు. అంతా చదివి సంపాదించినోళ్ళేనా ఏంటి? పొలం పుట్ర అమ్మి చదివించాల్సినంత ఆగత్యం ఏం వచ్చి పడింది? నా బొందిలో ప్రాణం ఉండగా సెంటు భూమి కూడా అమ్మడానికి ఒప్పుకోను" అత్తగారు విశ్వరూపం చూపింది.

"నీలమ్మా! పొలం పుట్రా అంతా అమ్మేశావు. చివరకు ముక్కుల్లోనివి మూతుల్లోనివి కూడా తెగనమ్మి నీకంటూ ఓ ఆధారం లేకుండా చేసుకుంటున్నావు. బావయ్య చూస్తే ఏం పట్టించుకునే మనిషి కాదు. నీ గురించి కూడా నువ్వు ఆలోచించుకోవాలి గదే!" స్నేహితురాలు హితబోధ చేసింది.

ఏదో ఒక రోజున కొడుకులే అందరి మాటలకు సరిపడే సమాధానం చెప్పగలుతారనే ఓర్పుతో అందరినీ ఆమెకు తృప్తినిచ్చే జీవితాలకు భాగస్వాములను చేసి కుగ్రామవాసులను పట్నవాసులుగా ఓ ఇంటివారిని చేసి పంపింది. అలసి విశ్రాంతి తీసుకుంటున్న టైంలో ధనుంజయం అకాలమరణం గ్రామాన్ని ఆమె వదలవలసిన పరిస్థితి కలిగించింది. కొడుకులకు దానికి మార్గం వెతకటం పెద్ద కష్టం కాలేదు. నవమాసాలు, మోసి కని పెంచి మార్గదర్శకురాలైన తల్లిని నెలలు చొప్పున పంచుకుని తల్లి ఋణం తీర్చుకునే కొడుకులుగా శ్రీకారం దిద్దారు.

నాటకీయ పరిస్థితులలో, కొడుకులింట కాపురంలో రకరకాల పాత్రలలో నీలమ్మ పరకాయ ప్రవేశం సొరకాయ కోసినంత తేలికగా చేయాల్సొచ్చింది. అందుకు కొన్నిచోట్ల కొడుకులూ, కొన్నిచోట్ల కోడళ్ళూ చాకచక్యంగా బాధ్యత వహించారు. నీలమ్మను నెలల చొప్పున పంచుకున్నప్పుడే ఆమె సేవలను ఏదో ఒక రూపంలో ఉపయోగించుకోవాలనే ఆలోచన వారిలో లేకపోలేదు. ఆ విషయం నీలమ్మకు తెలియనిది కాదు. అందుకు ముందుగా ఎవరో ఒక్కరు పుణ్యం కట్టుకుంటే బాగుంటుందని కొన్ని నెలలు అసహనంగానే నెట్టుకొచ్చారు. చివరకు ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడన్నట్లు ఆఖరి కోడలు అతి తెలివిగా ఆరంగేట్రం చేసింది. ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తున్న మిగతా వారు అత్తగారు తమ తమ ఇళ్ళకొచ్చేసరికి పథకాలతో రెడిగా ఉండి బరిలో దించారు.

ఆమెకు యుక్తులు, కుయుక్తులతో మనుషులుంటారనే విషయం కొడుకులింట్లోనే అనుభవానికొచ్చింది.

త్రాగుబోతైనా ధనుంజయం కూడా తల్లిని

## జీవితం



**మనిషి జీవితం**
**తీపి జ్ఞాపకాల**
**చేదు అనుభవాలతో నిండిన**
**రసస్ఫోరకమైన**
**వంద పుటల కావ్యం**
**తీపు, చేదు రుచులు**
**కలగలిసిన**
**విలక్షణమైన వంటకం**
**తీపి జ్ఞాపకాల లాలనలో దేహం**
**ఆనంద తరంగితమై**
**దూది పింజెలా తేలిపోతుంది**
**అరవిరిసిన కన్నులలో**
**పరవశత్వంలో సోలిపోతుంది**
**నునులేత పల్లవమై**
**తరుణకాంతులతో తడిసిపోతుంది**
**చేదు అనుభవాల తాకిడికి**
**హృదయం**
**మార్దవాన్ని కోల్పోయి**
**నెర్రెల నేల అవుతుంది**
**వేళ్ళతో**
**కూలిపోయి**
**ఎండిన మోడవుతుంది**
**గాయాలతో కాలిపోయి**
**వేదనాశాల అవుతుంది**
**బతుకులోని తీపుని, చేదుని**
**సమభావంతో చూచుకున్ననాడు**
**దుఃఖం దూరంగా జరుగుతుంది**
**ఆనందం కరతలామలకమౌతుంది**

**– జి. నీలకంఠ**



## శ్రీ ప్రకాశం పంతులు గారి 133వ జన్మదిన వేడుకలు

మదరాసు తెలుగు అభ్యుదయ సమాజము వారు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 133వ జయంతి, చెన్నై ఫోర్టు స్టేషన్ సమీపాన గల ఆయన శిలా విగ్రహము దగ్గర ఘనంగా నిర్వహించారు.

సభకు శ్రీ కె. కుప్పుస్వామి స్వాగతం పలుకగా సమాజ వ్యవస్థాపక కార్యదర్శి పేరిశెట్ల భాస్కరుడు అధ్యక్షత వహించి, స్వాతంత్ర్య సిద్ధికై సర్వస్వం త్యాగము చేసిన త్యాగశీలి, ఆంధ్రకేసరి అని వారి అడుగు జాడలలో విద్యార్థినీ విద్యార్థులు నడవాలని బాలబాలికలకు ఉద్దేశించి హితువు పలికారు.

ముఖ్య అతిథిగా చెన్నై కార్పొరేషన్ బాలికల మహోన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు శ్రీ పి. మునిశేఖర్ తమ ప్రసంగములో చెన్నై ప్రధానిగా ప్రకాశం పంతులుగారు ఎనలేని సేవ చేశారని, ఆంగ్లేయుల నెదిరించిన ధీశాలి, ఆదర్శజీవి యని, ప్రకాశంగార్ని కొనియాడారు.

ఈ కార్యక్రమములో జనని ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, సమాజం అధ్యక్షులు ఎమ్.ఆర్. సుబ్రహ్మణ్యం పలువురు బాలికలు హాజరైనారు. విద్యా సంవత్సరంలో 10వ తరగతి తెలుగులో పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థిని కె. శైలజ (కార్పొరేషన్ బాలికల మహోన్నత పాఠశాల, కొరుకుపేట, చెన్నైకు ముఖ్య అతిథి మునిశేఖర్ పుస్తకాలను పంపిణీ చేశారు.

తల్లిలాగే చూశాడు. సంపాదనంతా సారా కొట్టులోనో, కల్లుపాకల్లోనో సర్దేసినా సాయంత్రం అయ్యేసరికి ఒక చేత్తో నీలమ్మకూ, మరో చేత్తో తల్లికీ ఏ పండో, ఫలమో తెచ్చేవాడు.

పేగు తెంచుకుని పుట్టిన బిడ్డలు తల్లి దండ్రులను సుఖపెట్టకపోయినా వారి చేష్టలతో తల్లిదండ్రులను కృంగదీయకుండా ఉంటే ఓపికున్నంతవరకూ బిడ్డల సుఖానికి అవరోధంగా మెలగరనేది సత్యం. కానీ నీలమ్మకు ప్రేమ నటించడం లోలోపల బాధించినా చిరునవ్వుతో స్వీకరించి ముందుకు సాగింది.

ఎదురుగా గోతిని పెట్టి గోముగా కళ్ళు మూసి నడిపించటంలో ఎవరికి వారే దిట్టయ్యారు. అది గొయ్యయినా, నుయ్యయినా ఆమెకు దాహము తీర్చే అమృతభాండమే!

తనతో పనులు చేయించుకోడం కొరకు ఒక్కొక్కరి నటనా చాతుర్యం గుర్తుకొస్తే జాలి వేసేది. ఒక్కొక్కప్పుడు ఎలాంటి సాహసం చేసేందుకైనా వెనుకాడని మనుషులని గుర్తిస్తే ఒళ్ళు గగుర్పొడిచేది. వారి నోటి నుండి వచ్చేవి మాటలు కాదు. అమృతపు గుళికలు కూడా దిగదుడుపే అనిపించినట్లుండే అక్షరాల పొందిక, ఆ పొందికకు జోడించిన అభినయం అదరహో అనిపించేంత సొంపుగా ఉంటుంది. ఇక అలాంటి సందర్భంలో –

ఒక కోడలు మరేం లేదు నేను షాపింగ్‌కు వెళుతున్నాను. వచ్చేటప్పటికి లేట్ అవుతుంది. పనమ్మాయి వస్తుంది దగ్గరుండి వన్నీ చేయించండి. ఇల్లు తడిగుడ్డ వెయ్యమని కూడా చెప్పాను. మీరు కూడా గుర్తు చెయ్యండి, అడసలే మతిమరుపుది" అని అక్కడి నుండి బయటకు నాలుగడుగులేసింది అలాగే అన్నట్లు తలాడించిన అత్తగారిని చూసి.

మరొక కోడలిది అత్తగారికి పని అప్పగించడంలో అందెవేసిన చెయ్యే! ఒక కొడుకింటి నుండి ఆ కొడుకింటికి చేరేటప్పటికీ "మీరొచ్చారా! మా అమ్మ వస్తుందేమో అను కున్నాను. ఈ రోజు మీరు వస్తారని తెలుసు అందుకనే మా అమ్మకు కబురు పెట్టాను" అంటూ ఆహ్వానించింది, ఆ ముద్దుల కోడలు.

"ఎందుకమ్మా?" అని అడిగింది నీలమ్మ.

"ఎందుకేమిటండీ? మీరు వస్తే మీకు మంచి చెడ్డలు చూడటానికి! ఓ మనిషి కావాలి కదా?"

"ఈ మాత్రానికి అమ్మెందుకూ? నేను చేస్తే నచ్చదా?" కాస్తంత అమాయకంగా, నిష్కార గానే అడిగింది నీలమ్మ కూడా.

"అత్తయ్యగారూ! ఆ నాలుగు రోజులు మీరేం చేస్తారు? మీరు చాలా మంచి వాళ్ళండీ" అంది కిలకిలా కేరింతలు కొడుతూ విజయ సాధించినట్లు ఫీలయ్యి.

గర్భాశయం తొలగించబడిన తరువా కూడా నెలసరి రోజులు ఎదురౌతాయనే కొత్త విషయం అప్పుడే తెలిసింది. దాంతో నీలమ్మ కోడల్ని పిచ్చిదాన్ని చూసినట్లు చూ ఆమె ప్రవర్తనపై జాలేసి "పాపం!" అన్న అదోలా నవ్వుతూ ప్రయాణ బడలిక తీ కుండానే వంటింట్లోకి డ్యూటీపై వెళ్ళింది.

మేసే గాడిదను కూసేగాడిద వచ్చి చె గొట్టిందన్నట్లు ఒకరిద్దరు కొడుకులు, కోడళ్ళ నీలమ్మకు ఎలాంటి పనులు పురమాయిం కుండా చూసుకోవాలనే ఆలోచన ఉన్నా మి లినవారి చర్యలతో మారిపోయారు, మౌనం ఉండిపోయారు.

కల్లాకపటం తెలియని మనుషులు, మ మరాళ్ళు మధ్య ఆమె కొంత ఊరట చె గలిగింది.

రోజులు గడిచి నీలమ్మ తరచు అస్వ లోనైన అనుభవం కొడుకులందరి ఇళ్ళల్లో ఎదురైంది. ఒకరికి పనిచేసే స్టేజి దా మరొకరి సహాయం అందుకోవాల్సిన ఆమె చేరిందనే నిర్ణయానికొచ్చి పాలుపోని సంకట స్థితిలో భవిష్యత్ ప్రణా తరచు తర్జన భర్జనలతో చర్చలు నీలమ్మ అభిప్రాయం తెలుసుకునే ఆలో చేయకుండా అందరూ కలసి నీలమ్మను "ఏజ్ హోం"కి తరలించి ఊపిరి పీల్చుకున్నా

"ఓల్డ్ ఏజ్ హోమ్" దానిలోని పరమార్థం వెనుకగల యదార్థం తెలిసే అప్పుడప్పుడూ స్వల్పంగా బాధించే అస్వ కాస్తా దీర్ఘకాలిక రోగంగా రూపం నీలమ్మను మంచాన పడేసింది.

"అమ్మా! అమ్మా!" అంటూ లేని ప్రేమ నటించిన కొడుకులూ "అత్తయ్యా! అత్తయ్యా!" అంటూ లేని గౌరవం నటించిన కోడళ్ళూ కలిసి ఇంత ఘాతుకానికి వడికడతారని కలలో కూడా ఊహించలేకపోయింది. శారీరకంగా బాధిస్తారు అనుకుందేగానీ మానసిక క్షోభకు గురిచేస్తారు అని ఆఖరి నిమిషం వరకు గుర్తించలేకపోయింది. అక్కడ విడిచిపెట్టి వెళ్ళిపోయేవరకూ "ఓల్డ్ ఏజ్ హోం" అంటే అదేదో హాస్పిటల్‌లాంటిదే అనుకుంది. నాలుగు రోజుల్లో తిరిగి కొడుకుల ఇళ్ళల్లో మనుమలు, మనుమరాళ్ళతో ఎప్పటిలాగా ప్రేమ వాత్సల్యాలతో గడిపే అవకాశం అయినా ఉంటుంది అనుకుంది. కోడళ్ళకు పనీ పాటా చేసి ఓపికంతా నశించినా సరే కాని వారు చేసిందేమిటి?

అసలు తనని తన బిడ్డలు ఎందుకు దూరంగా నెట్టేశారు?

లోకంలో తల్లులందరి పరిస్థితి ఇదేనా? "ఇంతకంటే దారుణంగా చూసేవారూ ఉంటారు. పువ్వుల్లో పెట్టినట్లు చూసుకునే వారూ ఉంటారు. తన రాత ఇంతే" అని సరి పెట్టుకుందామనుకున్నా సరిపెట్టుకోలేక పోయింది.

తన వల్ల ఇంట్లో ఎవరికైనా ఇబ్బంది కలిగిందా? అని ఆలోచించింది. దానికి సమాధానం ఎంత అన్వేషించినా దొరకలేదు. చీమకు కూడా హాని చెయ్యని తనకెందుకీ పరిస్థితి? ఓ యంత్రంవలే పనిచేయగలిగినన్నాళ్ళూ చేయించుకున్నారు. ఎప్పుడైతే మూలనబడే పరిస్థితి ఏర్పడిందో ఇక అనవసరం, ఉంటే ఎదురు చేయాల్సొస్తుందనే భయంతో వది లించుకున్నారు. ఏమిటీ అన్యాయం? ఎందు కింత ఘోరం? వయసుడిగిన తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత మనది అనే భావం బిడ్డలలో ఎందుకు దూరం అవుతోంది? ఏదో ఒక రోజున వాళ్ళూ తనలాంటి తల్లిదండ్రులవు తారు గదా! అప్పుడు వాళ్ళ పరిస్థితి ఏమిటి? ఆ ఊహే భరించలేకపోయింది. తన బిడ్డలకు తన పరిస్థితి వారి బిడ్డల నుండి ఎదురు కాకూ డదు అని కూడా తల్లడిల్లింది ఆ తల్లి మనసు.

నీలమ్మ, వయస్సులో ఉన్నప్పుడు ఏమాత్రం ఒంట్లో బాగోక మాత్రలేసుకోకుండా బద్ధకించి ముసుగుపెట్టి పడుకున్నా చెరొక పక్కనా నోరేసుకుని పడిపోయేవారు. మందో మాకో వారెదురుగా వేసుకునేవరకు నిద్రపోనిచ్చేవారు కాదు. ధనుంజయం అయితే మరీను...

రాత్రీ పగలూ గొడ్డు గోదాలకి నిద్ర చంపుకుని చాకిరీ చేసి పైసా పైసా కూడుబెట్టి ఏం సాధిస్తావు? ముందు ఒంటి సంగతి చూసుకో. నువ్వు బాగుంటేనే పిల్లలైనా, నేనైనా. ఇప్పుడే వస్తా" అని ఆమెకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా వెళ్ళి అరగంటలో మందుల కవరుతో వచ్చాడు. ఆమె పై ప్రాణాలు పైనే పోయాయి. ఏఏ మందులెలా వాడాలో డాక్టర్ చెప్పిన విధంగా వివరించు తున్నాడు. కానీ నీలమ్మ భర్త మాటలు విని పించుకునే స్థితిలో లేదు. భర్త ఖర్చు పెట్టేసిన డబ్బును తిరిగి నోట్లుగా ఎలా చూడాలి అనే ఆలోచనలోనే ఉంది.

## ఈషాకొప్పీకర్ పెళ్ళి!

'లెస్బియన్' గర్ల్ ఈషాకొప్పీకర్ త్వరలో పెళ్ళి చేసుకోబోతోందట. బాలీవుడ్‌లోని టెక్నీషియన్‌తో ఈమెకి చాలాకాలం నుంచి స్నేహసంబంధాలు కొనసాగుతుండగా ఆ స్నేహం పెళ్ళికి దారి తీసిందన్నది బాలీవుడ్ బోగట్టా! అయితే పెళ్ళయినా సినిమాల్లో నటిస్తానని ఈషాకొప్పీకర్ చెప్పిందట!

"అమ్మా! బట్టలు కుట్టించవే, ఈ బట్టలతో కాలేజీకి వెళ్ళాలంటే అందరి ముందూ సిగ్గే స్తోందే. సరైన బట్టలను కూడా వేసుకోలేని పరి స్థితుల్లో చదువెందుకూ పోనీ మానేస్తాలే" కొడుకు మాటలు గుర్తొచ్చి నిలువెల్లా ఒణికి పోయింది.

ధనుంజయం అన్నీ డాక్టర్ చెప్పిన విధంగా చెప్పి జాగ్రత్తగా వాడమని హెచ్చరించి అక్కడ నుండి బయటకు వెళ్ళిన కొద్దిసేపటికి తల్లి ఇచ్చిన మాట ప్రకారం బట్టలు కుట్టించుకోవ టానికి డబ్బులు తీసుకునేందుకు టైంకు కొడుకు ప్రత్యక్షమయ్యాడు. భర్త తెచ్చిన మందు లను మందుల దుకాణంలో వాపసు ఇచ్చి బట్టలు కుట్టించుకోమని కొడుకు చేతికిచ్చింది. ఆ విధంగా చేయడానికి కొద్దిసేపు నసిగినా అమ్మ ఆరోగ్యం కంటే కొత్తబట్టల మీదే ఆశ ఎక్కువగా ఉండటంతో తల్లి ఆజ్ఞకి మొగ్గు చూపాడు.

గత జ్ఞాపకాల తోరణాలు నీలమ్మని ఉక్కిరి బిక్కిరి చేశాయి.

నీలమ్మకు నెల రోజుల తర్వాతగానీ పూర్తిగా గది బయటకు వచ్చి "ఓల్డ్ ఏజ్ హోమ్" అంటే ఏమిటో తెలుసుకునే అవకాశం కలగలేదు. అప్పటికీ శారీరకంగా కొద్దిగా తేరు కున్నట్లు కనిపించింది. అక్కడ అందరూ తల నెరిసిన తల్లులే. అందరి కథలూ వేరైనా కారణం ఒక్కటే. బిడ్డల ఆదరణకు నోచుకోక పోవటం.

నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుం దన్న చందముగా నీలమ్మ అందరికీ ఆప్తురాల య్యింది. కానీ తన కన్నబిడ్డలు తనను దూరం చేసిన విషయంలోనే అందరికీ అందమైన అబ ద్ధాలు చెప్పి కొడుకులను సన్మార్గులుగా అందరి దృష్టిలో ఉంచే ప్రయత్నం చేసింది.

అక్కడ అందరినీ ఎవరో ఒకరు చూసి పోయేవారు. నీలమ్మలాంటి అభా గ్యులు చాలా తక్కువ.

"ఎవరూ రావటం లేదు. ఒక ఉత్తరం ముక్క రాయకపోయావా?" గుర్తించిన అందరూ జాలిగా అడి గారు.



# (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | | | 3 | |
| 4 | | | | 5 | | |
| 6 | | | | | | 7 |
| | | | 8 | | 9 | |
| | 10 | 11 | | | | |
| 12 | | | | 13 | 14 | |
| 15 | | | | | | |

**పజిల్ చేరవలసిన తేదీ**
**18-09-2004**
**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

## ఆధారాలు:

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

### అడ్డం

1. దండెము అటు ఇటు అయితే హృదయము
3. చేతకాని వాడిని ఇటు తిరిగి దండం పెట్టమంటారు
5. చాటువంటిదే సాధారణంగా జంటగా ప్రయోగిస్తారు.
6. సవరణ తలతీస్తే ఒక ఏరు
9. ఎలుగుబంటి లేదు
10. పురుగులా కనిపించే పిల్లవేరు
13. ఉన్నది
15. మరుగున పాము ఉన్నదని భయమా? అది గడ్డపార

### నిలువు

2. 3 అడ్డానికి కుడి ప్రక్క
3. అటు తూనీగ రంధ్రముంది
4. సవరణ తలతీసే ఒక ఏరు
7. చెదరిన
8. సందేహము
11. చురుకైన పిల్లవాడిని ఈ కాయతో పోలుస్తారు
12. చారుడు
14. చంచల, చివరతో మొదలు

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు

..............................................

చిరునామా.......................................

..............................................

..............................................

పిన్‌కోడ్ : ☐☐☐☐☐☐

**25-08-2004 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. పి. వేదవతి, హైద్రాబాద్
2. ఎమ్.వి. రామిరెడ్డి, గూడూరు
3. జి. తులసి, నెల్లూరు
4. ఎ. జయప్రభ, తడ
5. కె. నమతారావు, విజయనగరం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1 గో | 2 పు | డు | | 3 చి | క్క |
| 4 వ | | క్కి | | 5 కు | ట్టి | |
| 6 ధూ | ర్జ | టి | | | | 7 కా |
| టి | | | 8 కా | | 9 వే | దం |
| | 10 వె | 11 గ | టు | | | బ |
| 12 సాం | | ర | | 13 తి | 14 మి | రి |
| 15 పు | న్నా | గ | ము | | న్న | |

"ఒక్కటేం ఖర్మ! అయిదు రాయించాను"

"మరెవరూ రాలేదా?"

"ఒకటికి ఐదుగురు బిడ్డల తల్లినిగదా! అయిదుగురికీ రాయించాను. ఖాళీ దొరికుందదు. దొరికితే ఎందుకు రారు? ఎవరికి వారు ఇంకొకళ్ళు వెళతారులే అని సరిపెట్టుకుంటారు" ఆ మాటలు చెబుతున్నప్పుడు ఆమె కనుగుప్లు నీటి బుడగలుగా మారాయి. కనీసం అదే నిజమయినా బాగుండేది అనుకుంది. ఆ ఆలోచన కూడా చేయని కొడుకులైపోయారని లోలోపల వాపోయింది.

నిదానంగా ఆమె కన్నబిడ్డల విషయంలో చెపుతున్నది అబద్ధం అని గుర్తించి ఏ ఒక్కరూ ఆమె దగ్గర వాని ప్రస్థావన తెచ్చి ఇబ్బంది పెట్టకుండా ఉండిపోయారు. "ఇలాంటి తల్లిని బాధించే కొడుకులు కూడా ఉంటారా?" అని అక్కడున్న ఎందరో తల్లులు జాలిపడ్డారు.

రోజులు వారాలై, వారాలు నెలలై, నెలలు సంవత్సరాలుగా మారకుండానే నీలమ్మ పరిస్థితి లోలోపల క్షీణించుకు రావటం మొదలైయింది. తరచూ అక్కడ మరణాలు సంభవిస్తూనే ఉంటాయి. కళ్ళముందు జరిగే మరణాలు ప్రతి ఒక్కరిలోనూ ఎంతో కొంత భయాన్ని రేపెడతాయి. అంతా ఇంచుమించు సమవయస్కులు కావటం, తల్లులు కావటంతో అవి మరీ కృంగదీస్తున్నాయి.

నీలమ్మ మంచం దిగలేని స్థితికొచ్చేసింది. దాంతో అక్కడ సిబ్బంది కానిపనులు కూడా చేయవల్సొచ్చింది. ఆ వయసులో ఆ పరిస్థితులలో కన్నబిడ్డలు ప్రేమతో చేయాల్సిన పరిచర్యలు అక్కడి పనివారు, తమ కర్తవ్యంగా చేస్తుంటే మనసు విలవిలలాడిపోయింది.

మృత్యువు సమీపిస్తోందని ఆలోచించి ఆలోచించి చనిపోవటంలో ఉన్న నరకయాతనకు ఆ "ఓల్డ్ ఏజ్ హోమ్" అజ్యం పోసి కొలిమికి దీటయ్యింది.

చనిపోయిన తర్వాతైనా తన వారు వస్తారో, రారో, తన శవం ఏ విధంగా వల్లకాటికి తీసుకెళ్ళబడుతుందో అనే ఆలోచనలతోనే నీలమ్మ నిర్మలమైన మనసులోని జ్యోతి ఆరి గాలిలో కలిసిపోయింది.